**PRESSMAN**
PRESS CLIPPING

| Publication | Andhra Jyoti |
|---|---|
| Language/ Frequency | Telegu/Daily |
| Edition | Bangalore |
| Date | 23 January 2015 |

Client: Paradise

**HEADLINE** : Hyderabad's Paradise Biryani aroma in city

## నగరంలో హైదరాబాద్ ప్యారడైజ్

23 January 2015, Friday

# బిరియానీ ఘుమఘుమలు



**ఆంధ్రజ్యోతి ప్రతినిధి, బెంగళూరు:** హైదరాబాద్‌లో బహుళ ప్రజాదరణ పొందిన ప్యారడైజ్ బిరియానీ ఇప్పుడు గార్డెన్ సిటీలో ఆహార ప్రియులను అలరించనుంది. ఇందిరానగర్‌లో తొలిశాఖను లాంఛనంగా ప్రారంభించింది. కేవలం బిరియానీకే పరిమితం కాకుండా అనేక వైవిధ్యమయమైన కాంంటినెంటల్ వంటకాలు తమ ప్రత్యేకమని 75కు పైగా వెరైటీలను రుచి చూసే అవకాశం కల్పిస్తున్నామని సంస్థ సిఎండి హాలీ హెమ్మటి, డైరెక్టర్ డాక్టర్ కాజీమ్ హెమ్మటి తెలిపారు. హైదరాబాద్ బయట ఇదే తమకు తొలి రెస్టారెంట్ అన్నారు. ఆరు దశాబ్దాలుగా హైదరాబాద్‌లో ఆహార ప్రియులకు సేవలందిస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో బెంగళూరులో మరిన్ని శాఖలను ప్రారంభించే ఆలోచన ఉందన్నారు. ఇంతవరకు రుచి చూడని అపురూప డిషస్ తమ ప్రత్యేకత అన్నారు. క్రికెటర్లు సచిన్ టెండుల్కర్, రాహుల్ ద్రావిడ్, సినీ నటులు సల్మాన్‌ఖాన్, అమీర్ ఖాన్, ప్రఖ్యాత పాకనిపుణుడు సంజీవ్ కపూర్‌లు ప్యారడైజ్ బిరియానీ ఖాతాదారులుగా ఉన్నారనారు. 2020 నాటికి టాప్-10 రెస్టారెంట్‌ల జాబితాలో చోటు సంపాదించుకోవాలన్నదే తమ లక్ష్యమన్నారు. రుచి నాణ్యత విషయంలో రాజీ పడని విషయంగా వ్యవహరిస్తున్నందునే తమకు వేలాది మంది ఖాతాదారులు ఉన్నారన్నారని చెప్పారు.